# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 156 గురువారం 18-04-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# అసలు సమరం షురూ! నామినేషన్ల పర్వానికి సర్వం సిద్ధం

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న ప్రారంభమయ్యే ఎన్నికల ప్రక్రియ జూన్ 1న ముగుస్తుంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరుగుతుంది. నాలుగో దశలో ఏపీ, తెలంగాణకు ఎన్నికలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున.. మే 13న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు.దేశవ్యాప్తంగా ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న ప్రారంభమయ్యే ఎన్నికల ప్రక్రియ జూన్ 1న ముగుస్తుంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరుగుతుంది.

నాలుగో దశలో ఏపీ, తెలంగాణకు ఎన్నికలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున.. మే 13న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సైతం మే 13న జరగనున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలను జూన్ 4వ తేదీన ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. లోక్ సభ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పొలిటికల్ హీట్ పెరిగింది.తొలి దశ ఎన్నికల్లో 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. ఏపీ, తెలంగాణ సహా పది రాష్ట్రాల్లో నాలుగో విడతలో పోలింగ్ జరగనుంది. మే 13న పోలింగ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18వ తేదీన మొదలు కానుంది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను దాదాపుగా ప్రకటించాయి. అయితే, బీఫామ్ చేతికి వచ్చేంత వరకు కొందరు అభ్యర్థులకు టెన్షన్ తప్పని పరిస్థితి నెలకొంది. ఎన్నికలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వెలువడుతుంది. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు అనుమతిస్తారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువిస్తారు. మే 13న ఎన్నికలు జరుగుతాయి. జూన్ 4న కౌంటింగ్ ఉంటుంది. జూన్ ఆరు నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది.తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నోటిఫికేషన్‌కి వేళైంది. ఈ నెల 18.. అంటే రేపే.. ఏపీలో 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు, తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. రేపటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 25 లోపు



ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ వేసేందుకు అవకాశం ఉంటుంది. ఏపీలో 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు, తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. రేపటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 25 లోపు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ వేసేందుకు అవకాశం ఉంటుంది. పబ్లిక్ హాలిడేలు, సెలవు దినాల్లోనూ నామినేషన్లు స్వీకరిస్తారు. దీంతో నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకుంటున్నారు అభ్యర్థులు.. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థుల వాహనాలను 200 మీటర్ల దూరంలోనే అధికారులు నిలిపివేస్తారు.అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతిస్తారు. హైదరాబాద్, విజయవాడలోనూ రేపటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభంకానుంది. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నేపథ్యంలో నగరంలో ప్రత్యేక నిఘా పెట్టినట్టు అధికారులు స్పష్టం చేశారు.

నాలుగో దశలో.. తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున.. మే 13న ఎన్నికల పోలింగ్ జరగనుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సైతం మే 13న జరగనున్నాయి. నాలుగో దశలో 96 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మే 13న ఆంధ్రప్రదేశ్, బీహార్, జారండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలను జూన్ 4వ తేదీన ప్రకటించనున్నారు.

ఏపీ, తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ ఇదే:

ఏప్రిల్ 18 – నామినేషన్ల స్వీకరణ
ఏప్రిల్ 25 – నామినేషన్లకు చివరి తేదీ
ఏప్రిల్ 26 – నామినేషన్ల పరిశీలన
ఏప్రిల్ 29 –నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ
మే 13 – పోలింగ్
జూన్ 4 – ఎన్నికల ఫలితాలు.

# నీకు చేతకాకపోతే రాజనీమా చెయ్... నీ సభలకు నేను కరెంట్ ఇస్తా: చంద్రబాబు

**అమరావతి:** గతంలో మంత్రులుగా పనిచేసిన ఇద్దరు నానీలు ఈ జిల్లాకు చెందినవారేనని వ్యాఖ్యానించారు. ఒకడు బూతుల నాని, మరొకడు నీతుల నాని అని ఎద్దేవా చేశారు. ఇక్కడ ఉండే నీతుల నాని... మాట్లాడితే రెండు చెప్పులు తీసుకుని కథలు కథలుగా చూపిస్తుంటాడని అన్నారు. నీతుల నానీ... నీకు పదవి ఇచ్చింది పవన్ కల్యాణ్ ను, నన్ను తిట్టడానికా? అని ప్రశ్నించారు. నీతుల నానీ... బందరులో ఏం అభివృద్ధి చేశారో చెప్పే దమ్ము నీకు ఉందా? అని ప్రశ్నించారు. ఈ సైకో జగన్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో సైకోను తయారు చేసి మమ్మల్ని మానసికంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాడు కానీ... మేం బుల్లెట్లకే భయపడలేదు ఈ సైకోలకు భయపడతామా? అంటూ వ్యాఖ్యానించారు. బందరు బైపాస్ రోడ్డులో నితీశ్ అనే వ్యక్తి రూ.150 కోట్లతో మాల్ కడుతుంటే ఎన్ఓసీ ఇవ్వకుండా



# నేడే నాలుగో విడత ఎన్నికలకు నోటిపికేషన్

- పది రాష్ట్రాలలోని 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు
- తెలంగాణ 17 స్థానాలకు, ఎపిలోని 25 సీట్లకూ నోటిఫికేషన్
- ఎపి అసెంబ్లీకి సైతం నాలుగో విడతలో ఎన్నికలు
- రేపటి నుంచే నామినేషన్ స్వీకరణ
- మే 13న పోలింగ్..జూన్ 4న కౌంటింగ్




న్యూ ఢిల్లీ – దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నిలకు సమయం దగ్గరపడింది. మొత్తం 7 దశల్లో దేశంలోని అన్ని లోకసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయడంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు

మిగతా 2లో

# అయోధ్యలో అద్భుత దృశ్యం.. బాలరాముడికి సూర్య తిలకం

లక్నో: అయోధ్యలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అయోధ్య బాలరాముడి నుదుటన సూర్యకిరణాలు ప్రసరించాయి. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున రాముడి నుదుటన కిరణాలతో సూర్యతిలకం దిద్దారు. రాముడి నుదుటన మూడున్నర నిమిషాలపాటు సూర్యతిలకం దిద్దారు. దాదాపు రెండు నిమిషాల పాటు పూర్తిస్థాయి తిలకంగా రాముడు దర్శనమిచ్చారు. రాముడి నుదుటన 58 మిల్లీమీటర్ల పరిమాణంలో సూర్య కిరణాలు ప్రసరించాయి. శ్రీరామనవమి సందర్భంగా అయోధ్యకు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు సూర్యతిలకం వీక్షించేందుకు అలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. సూర్య కిరణాలు రాముడి నుదిటిపై ప్రసరించేందుకు కటకాలు, అద్దాలు, గేర్‌బాక్సులను ఉపయోగించామని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. సూర్య చంద్రరాశుల తిథులు 19 ఏళ్లకు ఒకసారి కలుస్తాయి కావునా 19 గేర్ బాక్స్‌లను ఉపయోగించినట్టు సమాచారం. చాంద్రమాన తిథికి అనుకూలంగా సూర్య కిరణాలు ప్రతి



సంవత్సరం శ్రీరామనవమి రోజున రాముడి నుదుటిపై ఒకే స్థానంలో ప్రసరించేలా చేస్తారు. సూర్య కిరణాల ప్రసారం కోసం ఉక్కు, ఇనుము, బ్యాటరీలు, విద్యుత్ వాడలేదని సిబిఆర్ఐ పేర్కొంది.

# కేసీఆర్ కుటుంబాన్ని చూస్తే జాలేస్తుంది-మంత్రి కోమటిరెడ్డి



మెదక్: మెదక్‌లో వెయ్యి కోట్లు ఖర్చు చేసినా కూడా బీఆర్ఎస్ గెలవదు..

కేసీఆర్ కుటుంబాన్ని చూస్తుంటే జాలీ వేస్తుంది అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాధ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. మంత్రి కోమటిరెడ్డి బుధవారం నల్లగొండలో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ టచ్ చేస్తే బీఆర్ఎస్ పునాదులను కూల్చేస్తామన్నారు. దేశంలోనే దరిద్రమైన పాలన అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.. రేవంత్ రెడ్డి ముఖం చూడలేక కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు అంటూ మండిపడ్డారు. మేము గేట్లు తెరిస్తే.. ఎమ్మెల్యేలుగా ఉన్న సభ్యులు తప్ప బీఆర్ఎస్ లో ఎవరూ మిగలరు అని ఆయన చెప్పుకొచ్చారు. మరో 3 నెలల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని తెలిపారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి.. రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగిన రేవంత్ రెడ్డి.. రాష్టానికి సీఎం అయ్యారు..సొంత బిడ్డ జైలుకు వెళ్తే.. కేసీఆర్ తాను చేసిన పాపాలకు ప్రయశ్చితం చేసుకోవాలి అని

మిగతా 2లో

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం..

◆ భద్రాద్రి రామయ్య సేవలో తెలంగాణ మంత్రులు..



భద్రాచలం: దక్షిణ అయోధ్యగా పిలిచే భద్రాచలంలో.. సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ముత్యాలు, పగడాలు, పచ్చలహారంతో.. సీతారాములు మెరిసిపోయారు. మిథిలా స్టేడియంలో వేలాదిమంది భక్తుల నడుమ రాములోరి కళ్యాణం వైభవంగా సాగింది. వేదమంత్రోచ్చరణలు, రామనామ స్మరణతో మిథిలా స్టేడియం మార్మోగిపోయింది. ముందుగా.. సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు.దక్షిణ అయోధ్యగా పిలిచే భద్రాచలంలో.. సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ముత్యాలు, పగడాలు, పచ్చలహారంతో.. సీతారాములు మెరిసిపోయారు. మిథిలా స్టేడియంలో వేలాదిమంది భక్తుల నడుమ రాములోరి కళ్యాణం వైభవంగా సాగింది. వేదమంత్రోచ్ఛరణలు, రామనామ స్మరణతో మిథిలా స్టేడియం

మిగతా 2లో

# బీజేపీ 150 సీట్లు మించి గెలువలేదు-రాహుల్ గాంధీ

**ఆ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతుంది.. మొన్న 180 సీట్లు అన్న కమలనాధులు ఇప్పడు 150 మీద ఊగిసలాడుతున్నారు కూటమి బలం పెరుగుతున్నది.. అవినీతికి ఛాంపియన్ మోడీ.. బాండ్ల కుంభకోణం ప్రధాని సృష్టే**

లక్నో: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఘజియాబాద్ లో ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ%ౌ% అసలు సమస్యలపై ప్రధాని మాట్లాడరని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేనని, 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో 180సీట్లు గెలుస్తుందని అనుకున్నానని, అయితే బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుందని రిపోర్ట్ లు వచ్చాయన్నారు బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుందనే అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందని అంటూ ఉత్తరప్రదేశ్‌లో తమ కూటమి మంచి ఫలితాలు సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు..గత పదేళ్లలో ప్రధాని మోడీ నోట్ల రద్దు చేశారన్నారు. బడా వ్యాపారవేత్తల యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చారు. అందులో ఎన్నికల బాండ్ల గురించి ప్రస్తావించారు. ఎన్నికల బాండ్లు రాజకీయాల్లో పారదర్శకత కోసం తీసుకువచ్చామని సమర్థించుకున్నారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎందుకు



రద్దు చేసింది. పారదర్శకత కోసమే అయితే

# నేడే నాలుగో విడత ఎన్నికలకు నోటిఫికేషన్

చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే 3 దశల ఎన్నికల నోటిఫికేషన్లు రిలీజ్ చేసింది ఎన్నికల సంఘం .నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతోపాటు 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). స్థానాలకు నాలుగో దశలో ఎన్నికల జరగనున్నాయి . దీనికోసం ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల కానుంది. దీంతో ఆ రోజు నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చింది ఈసీ. ఇక ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ29న నామినేషన్ల ఉప సంహరణతో ఈ ప్రక్రియ ముగుస్తుంది. నాలుగో దశలో ఏపీ, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ జరుగుతుంది. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతలను ప్రకటిస్తుంది ఎన్నికల సంఘం.

ఏపీ, తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్:

ఎన్నికల నోటిఫికేషన్ జారీ - ఏప్రిల్ 18
నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం - ఏప్రిల్ 18
నామినేషన్లు దాఖలుకు తుది గడువు - ఏప్రిల్ 25
నామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26
నామినేషన్ల ఉప సంహరణ -ఏప్రిల్ 29
ఏపీ, తెలంగాణలో ఎన్నికలు - మే 13
ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన - జూన్ 4

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం..

మార్మోగిపోయింది. ముందుగా.. సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత.. కళ్యాణ క్రతువు పూర్తి చేసి.. అభిజిత్ లగ్నంలో సీతమ్మపై జీలకర్ర బెల్లం పెట్టించారు పూజారులు. ఆ వెంటనే.. సీతమ్మకు.. రామదాసు చేయించిన తాళిబొట్టును భక్తులందరికీ చూపించారు. రాములోరి చేతి దగ్గర ఉంచి మాంగళ్యధారణ చేయించారు. ఏడాదికోసారి జరిగే అద్భుతఘట్టం ఇది. రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపోయారు. కొలిచిన వారి కొంగుబంగారంగా ప్రతీతి ఉన్న భద్రాద్రి రామయ్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామనామాన్ని స్మరించారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తుల జయజయ నినాదాలతో, గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది.సాధారణంగా భద్రాచలం రామయ్యకు ప్రతి ఏటా శ్రీరామ నవమికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ కారణంగా ఈసారి సీఎస్ శాంతికుమారి.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రాములోరి కళ్యాణ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ పాల్గొన్నారు. ఎటువంటి ప్రొటోకాల్ లేకుండా.. సామాన్య భక్తుల్లా రాములోరి కళ్యాణం తిలకించారు. సీతారాముల కళ్యాణం పూర్తి కావడంతో.. భక్తులకు రాములోరి తలంబ్రాలను పంచుతున్నారు. ఇందుకోసం ఐదు లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు సిద్ధం చేశారు. అలాగే రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేశారు ఆలయ అధికారులు. ముత్యాల తలంబ్రాలను, లడ్డూలను అందించడానికి భద్రాచలంలో 60 కౌంటర్లు ఏర్పాటు చేశారు.శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా మైదానంలో ఈ వేడుక నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల నడుమ అభిజిత్ లగ్నంలో కళ్యాణ క్రతువును వేదపండితులు పూర్తిచేశారు. భద్రాచలం పుర వీధులన్నీ శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎస్ శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

కాగా, తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కళ్యాణం నిర్వహించారు. తర్వాత కళ్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కళ్యాణ మండపానికి వేంచేపు చేశారు.రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపత్తర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పొదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కళ్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.

అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్వామి వారి కళ్యాణ క్రతువు కొనసాగింది. అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం జరిపించారు వేద పండితులు.

కళ్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కళ్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామస్మరణతో మార్మోగాయి. కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ రామయ్య పాల్గొన్నారు. కళ్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది.ఇక స్వామి వారి కల్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారురు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ముత్యాల తలంబ్రాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేశారు. 2వేల మంది పోలీసులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా క్యూఆర్ కోడ్‌తో భక్తులకు దిశానిర్దేశం చేశారు.

# దండకారణ్యంలో కాల్పుల మోత

అతిపెద్ద ఎన్‌కౌంటర్ ఇదేనని పోలీసులు చెబుతున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నాలుగు నెలల వ్యవధిలో బస్తర్ రీజియన్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 79 మంది మావోయిస్టులు మరణించారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత తెలంగాణలోని భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు చెందిన శంకర్‌రావు కూడా ఉన్నారని తెలుస్తోంది. ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉన్నది. ఎన్‌కౌంటర్ ఘటనాస్థలి నుంచి భారీ యెత్తున ఏకే-47లు, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, కార్బైన్, 303 రైఫిల్స్, ఇతర ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. ఈ ఘటనలో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సహా ఇద్దరు జవాన్లకు కూడా గాయాలయ్యాయి. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని, చికిత్స కోసం దవాఖానకు తరలించినట్టు బస్తర్ రేంజ్ ఐజీపీ పీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ ఘటనను నక్సలిజంపై సర్జికల్ స్ట్రైక్‌గా ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ అభివర్ణించారు.ఎన్‌కౌంటర్ ఘటనకు సంబంధించిన వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు. కాంకేర్ జిల్లాలో మావోయిస్టులు భారీ ప్లీనరీకి సమాయత్తమవుతున్నట్లు పోలీస్ అధికారులకు సమాచారం అందింది. సీపీఐ(మావోయిస్టు) బస్తర్ డివిజన్ నేతలు శంకర్, లలిత, రాజు తదితరులు హాజరవుతున్నారని తెలిసింది.

దీంతో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), జిల్లా రిజర్వు గార్డు(డీఆర్‌జీ), రాష్ట్ర పోలీసులు, ఇతర భద్రతా దళాలు సంయుక్తంగా చోటేబేథియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో యాంటీ మావోయిస్టు ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో బీనగుండా-కొరగుట్ట అటవీ ప్రాంతంలో భారీ సంఖ్యలో సాయుధ మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి ఒక్కసారిగా కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురు కాల్పులకు దిగి, మావోయిస్టులను చంపేశారు. ఘటనాస్థలంలో మావోయిస్టుల మృతదేహాలతోపాటుగా భారీయెత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్‌కౌంటర్ ప్రారంభమైనట్టు సమాచారం. భద్రతా బలగాలు ఎత్తైన ప్రాంతం నుంచి కాల్పులు చేయడంతో కింది ప్రదేశంలో ఉన్న మావోయిస్టులు తప్పించుకొనేందుకు అవకాశం లేకుండా పోయిందని తెలిసింది. రెండు వర్గాల మధ్య సుమారు 4 గంటలపాటు ఎదురు కాల్పులు జరిగినట్టు తెలుస్తున్నది. కాల్పుల అనంతరం మావోయిస్టులు పారిపోయిన తర్వాత భద్రతా దళాలు ఘటనాస్థలాన్ని చుట్టుముట్టి గాలింపు చర్యలు చేపట్టాయి.ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల్లో డివిజన్ కమిటీ సభ్యులు నలుగురు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇందులో ఒకరు తెలంగాణలోని భూపాలపల్లి జయశంకర్ జిల్లా చిట్యాల మండలం చల్లగరిగె గ్రామానికి చెందిన శంకర్‌రావు అలియాస్ మురళి అలియాస్ శ్రీపల్లి సుధాకర్ కాగా.. మరొకరు బీజాపూర్ జిల్లా భామర్‌గఢ్ ప్రాంతానికి చెందిన లలితగా గుర్తించినట్లు సమాచారం. అయితే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు ముఖ్య నేతలు మృతిచెందినట్లు వస్తున్న వార్తలపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. తాజా ఘటన నేపథ్యంలో పోలీస్ అధికారులు ఛత్తీస్‌గఢ్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అప్రమత్తం చేశారు.ఈనెల 19 నుంచి లోక్‌సభ ఎన్నికల మొదటి దశ ప్రారంభం కానున్న నేపథ్యంలో తాజా ఎన్‌కౌంటర్ ప్రాధాన్యం సంతరించుకొన్నది. మావోయిస్టు ప్రభావిత బస్తర్ లోక్‌సభ నియోజకవర్గంలో తొలి దశ ఎన్నికల్లో భాగంగా 19న పోలింగ్ జరుగుతుంది. అదేవిధంగా తాజా ఎన్‌కౌంటర్ జరిగిన కాంకేర్ లోక్‌సభ స్థానానికి రెండో దశ పోలింగ్‌లో భాగంగా ఈనెల 26న ఎన్నికలు జరుగుతాయి. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఏ ఎన్నిక అయినా ఓటింగ్ శాతం తక్కువ ఉంటున్నది.ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య జరుగుతున్న పోరులో పదుల సంఖ్యలో మావోయిస్టులు మరణిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు ప్రభావిత బస్తర్ రీజియన్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు నెలల వ్యవధిలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 79 మంది మావోయిస్టులు మరణించారని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 2న బీజాపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సలైట్లు మృతిచెందారు.గత ఐదేండ్లలో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇదే అతిపెద్దదిగా తెలుస్తున్నది. 2018 ఆగస్టులో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో 15 మంది మావోయిస్టులు చనిపోయారు. అదే ఏడాది మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా రేల్-కస్నాసుర్ అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 40 మంది మావోయిస్టులు మరణించారు. మళ్లీ 2021 నవంబర్‌లో గడ్చిరోలిలో జరిగిన యాంటీ మావోయిస్టు ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు మృతిచెందారు. 2016లో 30 మంది నక్సలైట్లను గ్రేహౌండ్స్ బలగాలు చంపేశాయి.

**నక్సలిజం అతిపెద్ద శత్రువు: అమిత్‌షా**

ఛత్తీస్‌గఢ్ తాజా ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు. ఆపరేషన్ విజయవంతంగా సాగిందని పేర్కొన్న ఆయన.. భద్రతా సిబ్బంది ధైర్య సాహసాలను ప్రశంసించారు. దేశాభివృద్ధి, శాంతి భద్రతలు, యువత ఉజ్వల భవిష్యత్తుకు నక్సలిజం అతిపెద్ద శత్రువు అని అన్నారు. దేశానికి నక్సలిజం నుంచి విముక్తి కల్పించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. కాల్పుల్లో గాయపడిన భద్రతా సిబ్బంది కోలుకోవాలని అమిత్‌షా ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు.తాజా ఎన్‌కౌంటర్‌కు కాంకేర్ జిల్లా ఎస్పీ ఇంద్ర కల్యాణ్ ఎలీషా నాయకత్వం వహించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు మావోయిస్టులు భారీ విధ్వంసానికి కుట్ర పన్నారనే సమాచారం భద్రతా దళాలకు నిఘా వర్గాలు అందించాయని ఆయన తెలిపారు. అడవుల్లో వంద మందికిపైగా మావోయిస్టులు ఏర్పాటు చేసుకొన్న క్యాంపును భద్రతా బలగాలు గుర్తించి, సోమవారం సాయంత్రం ఆపరేషన్ ప్రారంభించాయని పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం కొండపైకి చేరుకొని కాల్పులు మొదలు పెట్టాయని వివరించారు.

# కేసీఆర్ కుటుంబాన్ని చూస్తే జాలేస్తుంది-మంత్రి కోమటిరెడ్డి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వ్యవహారంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జైలుకు వెళ్తారు.. రావులు అందరూ జైలుకు వెళ్తే చర్లపల్లి జైల్ సరిపోదు.. ఎన్టీఆర్ కు చంద్రబాబు వెన్ను పోటు పొడిచిన వ్యవహారంలో కేసీఆర్ కూడా అన్నారు అని ఆరోపించారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి సికింద్రాబాద్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలుచుకుంటుంది అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.: బిఆర్ఎస్ పార్టీని మూడు నెలల్లో రాజకీయంగా బొందపెడుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీల మాటల యుద్ధం నడుస్తోంది. బుధవారం నల్లగొండలో మంత్రి క్యాంపు కార్యాలయంలో వెంకట్ రెడ్డి మాట్లాడారు. కెటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తా అనడంతో బచ్చాగాడు రాజకీయాలు తెలియవని ఊరుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామనడం కెసిఆర్ మూరత్వానికి అర్థం వస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు తలుచుకుంటే బిఆర్ఎస్ పార్టీ పునాదులు లేకుండా చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు.తాము తలుచుకుంటే 30 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కాంగ్రెస్‌లో చేరుతారన్నారు. లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి 13 నుంచి 14 ఎంపి సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా రాదని ఎద్దేవా చేశారు. జూన్ 5 నుంచి పాలనపై దృష్టి పెడుతామని చెప్పారు. కెసిఆర్ పాస్ పోర్ట్ దొంగ అని, కష్టపడి సిఎం పదవి దక్కించుకున్న రేవంత్‌కు, నీకు పోలికా అంటూ చురకలంటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముఖం చూపించలేక రెండు సార్లు అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ రాలేదని, కూతురు తీహార్ జైల్లో ఉన్న కనీసం బెయిల్ తెచ్చుకునే ప్రయత్నంచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లుడు హరీష్ రావు, కొడుకు కెటిఆర్ తీహార్ జైలుకు వెళ్లడం ఖాయమని, యాదాద్రి థర్మల్ ప్లాంట్ వ్యవహారంలో జగదీశ్ రెడ్డి జైలు వెళ్తాడని పరోక్షంగా ఆరోపణలు చేశారు. మెదక్‌లో 1000 కోట్లు ఖర్చు చేసిన బిఆర్ఎస్ గెలవదన్నారు.

# బీజేపీ 150 సీట్లు మించి గెలువలేదు-రాహుల్ గాంధీ

బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు ఎందుకు దాచారు. ఏయే తేదీల్లో విరాళాలు అందజేశారో ఎందుకు దాచారు' అని నిలదీశారు.'ఈ ఎన్నికలు భావజాలానికి సంబంధించిన ఎన్నికలు. ఒకవైపు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తుండగా, మరోవైపు భారత కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయని రాహుల్ గాంధీ వివరించారు.. ఎన్నికల్లో 2-3 పెద్ద సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం అతిపెద్దది.. ద్రవ్యోల్బణం రెండవది, కానీ బీజేపీ దృష్టిని మళ్లించడంలో బిజీగా ఉంది. సమస్యలపై ప్రధాని కానీ, బీజేపీ కానీ మాట్లాడడం లేదన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, 'ఇది బీజేపీ వ్యక్తి నుంచి వచ్చిన ప్రశ్న, చాలా బాగుంది.. నేను ఏ ఆదేశాన్ని ఇచ్చినా పాటిస్తాను' అని అన్నారు. మా పార్టీలో ఈ (అభ్యర్థుల ఎంపిక) నిర్ణయాలన్నీ సీఈసీ తీసుకుంటాయని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు... రేవంత్ రెడ్డి అదే చేస్తున్నారని ఆరోపణ!

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు తాము సహకరిస్తామన్న హరీశ్ రావు

వ్యాపార అవసరాల కోసం పార్టీ మారుతున్నారని విమర్శ

వైఎస్ కూడా తమ పార్టీని నిర్వీర్యం చేయాలని చూశారన్న హరీశ్ రావు



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫోన్‌ను ట్యాపింగ్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బుధవారం ఆయన ఎన్టీవీ క్వశ్చన్ అవర్‌లో మాట్లాడుతూ... తన ఫోన్ ట్యాపింగ్‌కు గురవుతోందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అంతా ఉద్దేశపూర్వకంగా చేస్తోందేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు. ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా? అని సవాల్ చేశారు. ట్యాపింగ్‌పై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు తాము సహకరిస్తామన్నారు.కాంగ్రెస్ ఏ హామీని నెరవేర్చడం లేదని... సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్, టీడీపీలు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ట్యాపింగ్ పైనా దర్యాప్తు జరగాలన్నారు. ట్యాపింగ్ అంశంలో ప్రణీత్ రావు అయినా... ఇంకెవరైనా శిక్ష పడాల్సిందే అన్నారు. కోర్టులో నిర్ధారణ జరిగితేనే నేరం అవుతుందని పేర్కొన్నారు. ట్యాపింగ్ అంటూ ఇప్పుడు జరుగుతోంది అంతా బురద జల్లడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఫోన్ ట్యాపింగ్ అనేది పోలీస్ శాఖకు సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. తెలంగాణ సమాజంలో సానుభూతి ఎక్కువ అని... అందుకే రెండుసార్లు ఓడిన కాంగ్రెస్ పార్టీని సానుభూతితో గెలిపించారని అభిప్రాయపడ్డారు. మోసపూరిత హామీలు ఇవ్వడం కూడా ఆ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమే అన్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ కేడర్‌ను సన్నద్ధం చేయడంలో లోపం మరో కారణమన్నారు. దళితబంధు విషయంలో ఒకటి రెండుచోట్ల పొరపాట్లు జరిగాయని... దానిని సరిదిద్దేందుకు కేసీఆర్ చూశారన్నారు. కాంగ్రెస్ హయాంలో దాడుల పేరుతో వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చిన ఈ నాలుగు నెలల్లో వృద్ధులకు ఒక నెల పెన్షన్ ఎగ్గొట్టిందన్నారు. ప్రభుత్వంతో సరిగ్గా పని చేయించాలని ప్రజలు తమకు ప్రతిపక్ష బాధ్యతను అప్పగించారన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంటూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఓ వైపు విద్యార్థులు కలుషిత ఆహారం తిని ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తాను నేరుగా ప్రజలను కలుస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని... కానీ ఒకరోజు మాత్రమే కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. ఇదేనా ప్రజాపాలన అంటే... అని నిలదీశారు. కొంతమంది తమ వ్యాపార అవసరాల కోసం పార్టీని మారుతున్నారని హరీశ్ రావు అన్నారు. ఇతర పార్టీల నుంచి వస్తే తాము అప్పుడు చట్ట ప్రకారమే చేర్చుకున్నామన్నారు. ఎమ్మెల్యేగా తమ పార్టీ నుంచి గెలిచిన వ్యక్తిని కాంగ్రెస్ చేర్పించుకొని లోక్ సభ టిక్కెట్ ఇవ్వడం సమంజసమేనా? అని ప్రశ్నించారు. పార్టీ మారితే వెంటనే వేటు పడాలని రాహుల్ గాంధీ అంటున్నారని... మేనిఫెస్టోలో కూడా పెట్టారని గుర్తు చేశారు. కానీ రాహుల్ గాంధీ పక్కనే పార్టీ మారిన వ్యక్తి ఉన్నారని... మరి ఆయన మాటలు.. మేనిఫెస్టో తప్పేనా? అని మండిపడ్డారు. సభాపతి తమకు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ ఇన్నేళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా తమ పార్టీని నిర్వీర్యం చేయాలని చూశారన్నారు. మున్ముందు బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కుంగిపోవడం సాధారణమేనని... కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు దెబ్బతింటే తాము రాజకీయం చేయలేదన్నారు. వాటికి మరమ్మతులు చేయించినట్లు చెప్పారు. కానీ మేడిగడ్డ వద్ద కొద్దిగా దెబ్బతింటే రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దెబ్బతిన్న కాళేశ్వరానికి వెంటనే మరమ్మతులు చేయించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు జరిగితే శిక్షించవచ్చునన్నారు. కాళేశ్వరంలో బీఆర్ఎస్ పార్టీని ఎలా ఇరికిద్దామా? అని చూస్తున్నారు తప్ప రైతులను ఆదుకోవాలనుకోవడం లేదని విమర్శించారు. రైతులను ఇబ్బందిపెట్టే రాజకీయం వద్దని సూచించారు. తమ ప్రజెంట్ లీడర్... ఫ్యూచర్ లీడర్ కేసీఆరే అన్నారు. రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యకు దిగడం సరికాదన్నారు.

## నీకు చేతకాకపోతే రాజనీమా చెయ్... నీ సభలకు నేను కరెంట్ ఇస్తా: చంద్రబాబు

ఈ నీతుల నాని అడ్డుపడ్డాడని చంద్రబాబు ఆరోపించారు. "వైసీపీకి ఓటేస్తే ఏం చేస్తారు? అవినాశ్ రెడ్డిని అరెస్ట్ నుంచి తప్పించేందుకు ఆ అధికారాన్ని ఉపయోగిస్తారు. జగన్ మోహన్ రెడ్డీ... బాబాయ్ పై గొడ్డలి వేటు ఎవరేశారు? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పి ఆ తర్వాత ఓటు అడుగు... చెప్పే ధైర్యం నీకు ఉందా? ఆయన కన్న కూతురు, నీ చెల్లెలు మొత్తం వాస్తవాలన్నీ చెప్పింది. ఒకప్పుడు బాబాయ్ గొడ్డలి పోటు అంశాన్ని మాపై వేశారు... ఆ తర్వాత కోడికత్తి డ్రామా... నిన్న చూస్తే గులకరాయి డ్రామా. గులకరాయి ఎవడో వేస్తే నేను, పవన్ కల్యాణ్ వచ్చి హత్యాయత్నం చేశామంట. డిపార్ట్ మెంట్ నీది... కరెంట్ పోతే మేం కారణమా? నీకు చేతకాకపోతే రాజీనామా చెయ్... నువ్వు మీటింగు పెట్టుకో... నీకు కూడా మేం కరెంట్ ఇస్తాం... ఎక్కడా కరెంట్ ఆఫ్ కాదు.

ఒక దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేసిన దుర్మార్గుడు ఈ ముఖ్యమంత్రి. దళితులకు శిరోముండనం చేసిన వ్యక్తిని ఎమ్మెల్యేగా పెట్టుకున్నాడు... నిన్ననే అతడు దోషి అని తేలింది. జడ్జిలపై వ్యాఖ్యలు చేసిన ఒక ఎన్నారైని పక్కనబెట్టుకుని తిరుగుతున్నాడు ఈ జగన్" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పెడనలో నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను రియల్ హీరో అని అభివర్ణించారు. టీడీపీ సీనియర్ నేత కొనకళ్ల నారాయణను కూడా అభినందించారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పల్లె ప్రజల గొంతేండిపోతోంది

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్17:**మండు వేసవిలో తాగునీటికి పల్లెలు అల్లాడిపోతున్నాయి.మంచినీటి పథకాలు లేక కొన్నిచోట్ల ఉన్నవి మూలనపడి మరికొన్నిచోట్ల దాహార్తితో జనం అలమటిస్తున్నారు.నెత్తిన బిందెలు పట్టుకుని మహిళలు వ్యవసాయ బావులకు, నడిచివెళ్లాల్సిన దుస్థితి దాపురించింది.కూలినాలి చేసుకునే బడుగు జీవులు సైతం ప్లాంట్లకు వెళ్లి మంచినీళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది.తాగునీరందించే బోర్లు,రక్షిత పథకాలు ఏళ్ల తరబడి పనిచేయకపోయినా మరమ్మతుల ఊసెత్తని పాలకుల నిర్లక్ష్యం మండల వ్యాప్తంగా పల్లె ప్రజలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు.

### రాముని కళ్యాణాన అన్నదానానికి

### 50 కేజీల బియ్యం అందజేసిన తొగరు చెన్నారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఏప్రిల్17:**నెక్కొండ మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి భక్తుల కొరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరు చెన్నారెడ్డి 50కే.జీ.లబియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో వంగపండ్ల చిన్న రాజు,మంద శంకర్ ఆకుల మహేష్,కేతిడి రాజేష్ పోలిశెటి సతీష్,గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర సతీష్, రామచందర్,బాలు,మల్లేష్,రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సితారాముల కళ్యాణం

### -లక్ష్మణ్ స్వామీ అధ్వర్యంలో వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:**సూరిపల్లి గ్రామంలోని గుడి తండా గ్రామపంచాయతీ పరిధిలో గల దేవాలయంలో బుధవారం సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని గుగులోతు లక్ష్మణ్ స్వామి ఆధ్వర్యంలో భూక్య లక్ష్మి, ప్రతప్ దంపతులు కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.నవ దేవాలయాల ధర్మకర్త గుగులోతు లక్ష్మణ్ స్వామిగత 20సంవత్సరాల నుండి ఆలయంలో నిత్య పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడకు వచ్చే వెళ్లే భక్తులకు నిత్యం సేవలు చేస్తూ భక్తులు మొక్కులు చెల్లించు కుంటారు.గ్రామస్థులు, ఊరి పెద్దలు కన్నుల పండుగగా కల్యాణం జరిపించిన ప్రతాప్,లక్ష్మీ దంపతులను భోజనం అనంతరం అభినందించారు.

## సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించిన

### మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:**నెక్కొండ మండలం కేంద్రంలోని బొల్లికొండ గుట్ట పైన నిర్వహిస్తున్న సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం ఆలయంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వదిరాజు వెంకటేశ్వర్లు,ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు,ఎంపిటిసిలు,తాజా మాజీ సర్పంచ్ లు,క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు



**తొలి అక్షరం/గణపురం,ఏప్రిల్17:**గణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సీనియర్ నాయకులు ముక్కెర సాయిలు గౌడ్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి చనిపోయినారు.విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు బుధవారం సాయిలు మృతదేహానికి బిఆర్ఎస్ జండా కప్పి ఘన నివాళి అర్పించారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సాయిలు మృతదేహానికి బిఆర్ఎస్ గులాబీ కండువా కప్పి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న ఘనపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్,గంజి జన్నయ్య, ఘనపూర్ మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోట పోతుల శివశంకర్ గౌడ్,ల్యదల్ల శంకర్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్,ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దౌడు రమేష్,ముప్పిడి శంకర్ గౌడ్,కట్ల శంకరయ్య,బత్తిని శివశంకర్ గౌడ్,కసిరెడ్డి వెంకన్న,మాజీ ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్,బోయినీ సాంబయ్య ముదిరాజ్,ఆషాడపు మధు,తాళ్ల హరిప్రసాద్, మోటపోతుల చందర్ గౌడ్,పోతర్ల మల్లికార్జున్, శనిగరపు రాజేందర్ తదితరులు నివాళులు అర్పించారు.

# ఘనంగా రాములోరి కళ్యాణం

**-వేలాది మంది తరలి వచ్చిన భక్తులు**

**-యోగా లక్ష్మీ నరసింహ స్వామి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**-అంగరంగ వైభవంగా కళ్యాణం**





**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్17:** శ్రీ యోగలక్ష్మీనరసిం హ స్వామి సన్నిధిలోని ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం అర్చకులు కుమార చార్యులు,దేవేందర్ శర్మ, శ్రీ నంధనాచార్యులు,రాంబాబు,కళ్యాణం నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మొదట ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు, అనంతరం సీతారాముల ఉత్సవమూర్తులను కళ్యాణ మండపంలో అధిష్టింపజేసి సీతారాములను సర్వాంగ సుందరంగా అలంకరించారు.పెళ్లికొడుకు,పెళ్లికూతురు వేషధారణ లో,వజ్రవైఢూర్యాలతో సీతారాములు దగదగ మెరిసిపోయారు.సరిగ్గా ఉదయం 12గంటలకు మొదలైన సీతారాముల కళ్యాణ తంతు దాదాపు రెండు గంటలపాటు కొనసాగింది.కల్యాణ ఘడియ సమీపించగానే సీతమ్మవారి మెడలో శ్రీరాముడు మాంగళ్యధారణ గావించారు.లోకకల్యాణం కోసం శ్రీరాముడు సీతమ్మను పెళ్లాడి ఆదర్శ దంపతులుగా వర్ధిల్లారని వేదపండితులు ప్రవచించారు.కళ్యాణ తంతు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, తలంబ్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు బొల్లం రమేష్ బాబు, చౌడవరపు శ్రీనివాస్,బోల్లం సోమేశ్వరరావు,అల్వాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యోగ నంద యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం వచ్చిన భక్తులకు నిర్వహించారు.యూత్ సభ్యులు కిషోర్,బండి రమేష్, శేష్ కుమార్,ఇమ్మడి మహేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్,కమిటీ సభ్యులు గౌని ఉపేందర్, కే రవికుమార్,మిర్యాల వెంకన్న,వెంకట్ రెడ్డి,ఆర్యవైశ్యులు బి.మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ తోపాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలో సాయంత్రం ఏడు గంటల నుండి స్వామివారి కళ్యాణం జరిగిన సందర్భంగా మండల కేంద్రంలో రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు మంగళారతులతో స్వామివారికి సమర్పించుకున్నారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కొమ్ములవంచ,రామన్నగూడెం, పెదనాగారం,పడమటి గూడెం తో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# కొక్కిరేణి గ్రామాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**-శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్17:**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం దమ్మాయిగూడెం గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం కూసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఊడుగు అప్పారావు-స్వాతి దంపతులు మల్లం రామకృష్ణ సాయి దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణోత్సవం జరిపారు.ఈ కార్యక్రమం కూసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది.తిరుమ లాయపాలెం మండలంలో ని కొక్కిరేణి దమ్మాయిగూడెం,పిండిప్రోలు ఎర్రగడ్డ బీరోలు కాకరవాయి సుబ్లేడు పలు గ్రామాలలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..సీతారాముల చల్లని చూపు నియోజకవర్గ ప్రజల ఇంట ప్రసరించాలని ఆయన కోరారు.త్రేతాయుగం నాటి రామరాజ్యం గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నామంటే దానికి కారణం శ్రీరాముని పాలన అని శివరామకృష్ణ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులతో ఉన్న రామరాజ్యంపాలన సీఎం రేవంత్ రెడ్డి అందిస్తాడని ఆయన తెలిపారు. సీతారాముల దయతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కుసు అప్పారావు,సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు,కూసు వెంకటేశ్వర్లు,కూసు రాజేష్,ఉన్నం రాజా పోలే పొంగు వెంకటేశ్వర్లు,చీమ లక్ష్మయ్య,సిరి,గద్దె ఉపేందర్,ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్,తాటికొండ కిరణ్,దూదిమెట్ల వెంకట్, బానోత్ ప్రసాద్,మాజీ సర్పంచులు బానోత్ పంతులు నాయక్,బానోత్ రంగా,జర్పుల సీతారాములు, జరుపుల సేవా భాను,రమేష్,గోపోజి పిచ్చయ్య, పప్పుల ప్రసాద్,మెట్టు శ్రీను,మెట్టు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా రాములోరి కల్యాణం



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్17:**నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, మొదనతుర్తి,నెల్లికుదురు,రావిరాల గ్రామాలలో శ్రీరామనవమి పురస్కరించుకొని అంగరంగ వైభోగంగా సీతారాముల కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరామగిరి గ్రామంలో శ్రీ వివేకానంద సాంస్కృతిక సమితి నిర్వహణలో40వసంతాలుగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంను అత్యంత వైభవంగా జరిగింది.సీతారామ కళ్యాణ మహోత్సవానికి పచ్చని పందిళ్లతో రంగురంగుల తోరణాలతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండ నిర్వాహకులు గుడి ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో సంప్రదాయ బద్ధంగా వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ ఆద్వర్యంలో ఎడ్ల బండిపై సీతారాములను ఊరేగింపు నిర్వహించారు.కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి,కార్యదర్శి కళాధర్ రాజు పర్యవేక్షణలో నిర్వహించగా సీతారాముల కల్యాణాని తిలకించడానికి భాగ్యనగరం ఖమ్మం నల్గొండ మహబూబాబాద్ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు.సీత రాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీంధర్ రావు దంపతులు స్వామివారి పట్టు వస్త్రాలు సమర్పించారు.వివేకానంద సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రవీందర్ రావు దంపతులకు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద సాంస్కృతిక సమితి సభ్యులు పొరండ్ల సోమయ్య,చకిలం వెంకటేశ్వర్ రావు,లక్కి నరసింహారావు,గొల్లపల్లి యాదగిరి, గుట్టయ్య,రామగిరి ఉప్పలయ్య,నర్సయ్య సారయ్య గొల్లపల్లి రమేష్,మల్లయ్య,జంపాల రాములు,పోరండ్ల మనోజ్ కుమార్,శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన రామాలయ నిర్మాణానికి కృషి చేస్తా**

**-ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు**

నూతన రామాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేసి ఆలయాన్ని నిర్మిస్తానని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు హామీ ఇచ్చారు.నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..స్థానిక ఎంపీటీసీ ఆదూరి సుభాషిని కళాధరాజు,గ్రామస్తుల అభ్యర్థన మేరకు తన వంతు గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటానని నూతన గుడి నిర్మాణం సంవత్సరంలో పూర్తి చేయుటకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

# కుమ్మరుల సంక్షేమానికి పెద్ద పీటవేస్తాం

**-డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**



**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్17:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మరుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.మరిపెడ పట్టణంలో బుధవారం శాలివాహన సంఘం నూతన మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెనుకబడిన శాలివాహన సామాజిక వర్గం ఉన్నతికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.చెరువులలో మట్టి కుమ్మరుల హక్కుఅని,మట్టి అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు అలువాల ఉపేందర్,ప్రజాపతి,జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న,న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు అలువాల శ్రీశైలం,మండల కార్యదర్శి దూగుంట్ల వెంకన్న, కోశాధికారి సోమయ్య,సలహాదారు మల్లయ్య, సీతారాములు,లింగమూర్తి,నాగరాజు,కృష్ణ,సురేందర్,రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపుడి మరిపెడ ఎడ్జెర్లలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహొత్సవాలు

**-రమణీయంగా సీతారామ కళ్యాణం**

**-వాడవాడన మార్మోగిన జై శ్రీరామ్ నినాదాలు**





**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్17:**మరిపెడ మండలంలో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా ఆలయాలన్నింటిని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.సీతరాముల కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయాలన్ని కిక్కిరిసిపోవడంతో ఆయా ఆలయాల కమిటీలు వేసవి సందర్భంగా చలువ పందిళ్లతోపాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో హొరెత్తించారు.మరిపెడ పట్టణంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి పాల్గొని సీతారామ కళ్యాణాన్ని విక్షించారు.కల్యాణాన్ని చూసేందుకు వచ్చే భక్తులకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంచినీరు,బెల్లం పానకం పంపిణీ చేశారు.మండలంలోని ఏడ్జెర్ల గ్రామంలో రమణీయంగా నిర్వహించిన రాములోరి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.ఆలయ భాద్యులు కేతిరెడ్డి భారతీ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం నుండి ప్రత్యేకంగా వచ్చిన పురోహితులు నిర్వహించిన సీతారాముల కళ్యాణం భక్తులను కనువిందు చేసింది. గుండెపూడి గ్రామంలో కోలాహలంగా నిర్వహించిన నవమి వేడుకలలో మరిపెడ సిఐ హతీరామ్ నాయక్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.మండలంలోని తండధర్మారం గ్రామంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు నేతృత్వంలో శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,గంధసిరి అంబరీష, పానుగోతు రాంలాల్,కాలం రవీందర్ రెడ్డి, కుదురుపాక విష్ణు, గంట్ల రంగారెడ్డి, ఉప్పల నాగేశ్వర రావు,నూకల సరోత్తం రెడ్డి,ఆకారపు వేణు,ఉల్లి శ్రీనివాస్,గర్రీపల్లి కాంతారావు,గంధసిరి కృష్ణ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**-సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్17:**మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి టైగర్ ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటారని,అనంతరం జన జాతర భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబాబాద్ లో జరిగే జన జాతర భారీ బహిరంగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# గుంటూరు పల్లె లో ఘనంగా శ్రీ సీతా రామకళ్యాణం

**-పూర్వుల సేవలు స్మరణము చేసుకోవాలి**

**-దాస్యం రంగనాధ స్వామి**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్17:** గుంటూరు పల్లె గ్రామం చెన్నారవుపేట మండలంలోని అతి పురాతన శ్రీ రామాలయంలో కనుల పండుగగా శ్రీ సీతారామ కళ్యాణం జరిగింది.ఆలయ కమిటీ బృందం వారి ఆధ్వర్యంలో వేద పండితులు గ్రామ పురోహితులు దాస్యం రంగనాథ్ స్వామి తొలుత విశ్వక్సేన పూజా పుణ్యాహవాచనం, రక్షా కంకణాలతో భక్తులు కంకణ బద్దులై రాములోరి కళ్యాణం లో భక్తి శ్రద్ధలతో జరిగింది.శ్రీ రామ జయ రామ జయ జయ రామ అని భక్తులు మహిళలు పారాయణం చేశారు.

ఈ సంధర్భంగా భక్తులనుద్దేశించి రంగనాధ స్వామి ఆర్చకులు మాట్లాడుతూ...శ్రీరాముడు ధర్మ పరిరక్షణ పరిపాలన చేశాడన్నారు.అందరూ కూడా ధర్మము తో మెదళాలని అన్నారు.ఆదివారం తరువాత సోమవారం ఎలా ఐతే వస్తుందో స్మరణకు నిలయం ఆ దేవా దేవుడు అని అన్నారు.పూర్వుల స్మరణ సేవలు మనము కూడా చెయ్యాలని అపుడే మన కుటుంబానికి మేలు చేకూరుతుందని చెప్పారు. అనంతరం వేదం ఆశీర్వచనంతో కార్యక్రమం సుసంపన్నమైనదన్నారు.శ్రీ స్వామి కళ్యాణం వారి ఆనందం కనులారా చూసి మీ వంతు సేవలో ఉండాలని చెప్పి అర్చక దంపతులు మాలా ధారణ పాటలతో భక్తులు పారవశ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం,గ్రామ పెద్దలు,భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వారు హిందు బంధువులకు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:** శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వారు హిందు బంధువులకు శ్రీరామనవమి పండుగ సందర్భంగా హిందు బంధువులకు శుభాకాంక్షలు తెలియజేశారని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ అన్నారు.తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని బుధవారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వారి ఆధ్వర్యంలో పాటి మీద ఆలయంలో హిందు బంధువులకు శుభాకాంక్షలు తెలియజేసి శ్రీరామ ప్రసాద్ ని ప్రజలకు అందించారు.

ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి పండుగ రోజున నియమనిష్టాలతో ఆ రాముల వారిని పూజించడం వల్ల జీవితంలో కష్టాలన్నీ తొలగి సుఖ సంతోషాలు కలుగుతాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు ఉపాధ్యక్షులు తూర్పాటి శ్రీనివాస్,సలహాదారులు పేర్ల ముత్తయ్య, కిన్నెర శ్రీనివాస్,సెక్రెటరీ పేర్ల వీరస్వామి,జాయింట్ సెక్రెటరీ పేర్ల శ్రీనాథ్,ప్రచార కార్యదర్శి తూర్పాటి కోటేష్, క్యాషియర్ నిడిగొండ రంగయ్య కిన్నెర వెంకటేష్, సెక్రటరీ తూర్పాటి సుబ్రహ్మణ్యం,జాయింట్ సెక్రెటరీ అల్లం వెంకన్న,హైదరాబాద్ అధ్యక్షులు చిల్ల కృష్ణమూర్తి,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు తూర్పాటి సతీష్,తొర్రూర్ ఉపాధ్యక్షులు తూర్పాటి శైలేష్,తొర్రూర్ అధ్యక్షులు భూతం సైదులు,కుల పెద్ద మనుషులు కిన్నెర గురవయ్య,పత్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఒక్క అవకాశం ఇవ్వండి

**-స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:** నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క అవకాశం ఇవ్వాలని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని వంజంగి,వంజంగిపేట గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...దశాబ్ద కాలంగా బావ బావమరుదులు పోటీ చేస్తూ ఇరువురిలో ఒకరు గెలుపొందుతూ గ్రామాలలో ప్రజల సమస్యలను గాలికొదిలేసారని అన్నారు.ప్రజలను సమస్యలలోకి నెట్టి నాయకులు ఇద్దరు ఆర్థికంగా అభివృద్ధి చెందారని అన్నారు.గడచిన పది సంవత్సరాల నుండి ఒకరు తరువాత ఒకరు శాసనసభ్యులుగా ఎన్నికవుతున్నప్పటికి గ్రామాలలో నేటికీ సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని అన్నారు.అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్నదని మండిపడ్డారు.రానున్న ఎన్నికల్లో మామ అల్లుళ్లకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.నియోజకవర్గ ప్రజలు రానున్న ఎన్నికలలో అధికార పక్షానికి చెందిన మామను ప్రతిపక్షానికి చెందిన అల్లుడిని విజ్ఞులైన ఓటర్లు తరిమికొట్టి మార్పుకు నాంది పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండ రాజేశ్వరావు,అన్నపూర్ణమ్మ, బెండి నారాయణ రావు,లక్ష్మినారాయణ,పి రాజారావు, సోమేశ్, సుధాకర్,వై లక్ష్మణ్,లక్ష్మణ్,వై డొంకయ్య,పి.నరసింగరావు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పి

**-సితరాముల వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి**

**-జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)శ్రీకాకుళం,ఏప్రిల్17:** శ్రీరామ నవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఎచ్చెర్ల శ్రీరామ మందిరంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది.ఈ కళ్యాణోత్సవం లో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్ రాధిక దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.జిల్లా ఎస్పీ దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకులు సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించారు.ఈ కళ్యాణోత్సవంలో పోలీసు అధికారులు,సిబ్బంది కుటంబ సభ్యులు,ఎచ్చెర్ల గ్రామ పురజన భక్తులు కళ్యాణోత్సవం,పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.ధర్మం,సత్యం సిద్ధాంతాలను శ్రీరాముడు ఆచరించి మార్గదర్శకంగా నిలిచిన శ్రీరామ నవమి పండుగ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

అనంతరం ఎచ్చెర్ల పోలీసు కమ్యూనిటీ హాలు లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ దంపతులు ప్రారంభించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డన చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.ప్రేమ్ కాజల్, వి.ఉమా మహేశ్వర రావు,డిఎస్పీలు వై శ్రుతి,ఎల్. శేషాద్రి నాయడు,విజయ కుమార్,శ్రీనివాసరావు, ఆర్ఐలు,సిఐ,ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కు విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**-ఈనెల 20న నామినేషన్**

**-సీఎం,మంత్రులతో కలిసి నామినేషన్ దాఖలు చేయనున్న ఎంపీ అభ్యర్థి నీలం మధు**



**తొలి అక్షరం,రాష్ట్ర బ్యూరో(సాంబ)ఉమ్మడి మెదక్ ఏప్రిల్17:** శామీర్ పేటలో మంగళవారం రాత్రి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ డీసీసీ ప్రెసిడెంట్లు నియోజకవర్గ ఇన్చార్జిలు మండల బ్లాక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో మంత్రివర్యులు కొండా సురేఖ భేటీ

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఈనెల 20వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం రాత్రి శామీర్ పేటలోని ప్రైవేట్ అతిథి గృహంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,మెదక్ సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు,డీసీసీ ప్రెసిడెంట్లతో కలిసి మంత్రి కొండా సురేఖ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి ఎలా ముందుకెళ్లాలి అన్న అంశాలపై చర్చించి నేతలు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే పబ్లిక్ ను తరలించడంతోపాటు ఏర్పాట్ల గురించి కూడా పలు సూచనలు చేశారు. అలాగే ప్రచార పర్వానికి సంబంధించిన వ్యూహాలను వివరించారు. నియోజకవర్గస్థాయి కమిటీలతోపాటు మండల కమిటీలు వేసుకొని ముందుకెళ్లాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ కు ముందే వీటన్నింటినీ పూర్తిచేయాలని సూచించారు.ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పార్టీ నేతలు నాయకులకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం మహొత్సవం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:** రామచంద్రపురం పట్టణంలో సాయి నగర్ కాలనీ నందు పంచముఖ ఆంజనేయ దేవాలయంలో ఘనంగా శ్రీరామ నామమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముందుగా భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గృహమునందు శ్రీరాముల విగ్రహాలు ఊరేగింపుగా తీసుకువచ్చి దేవాలయం నందు కళ్యాణ మహొత్సవం జరిపించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి,సత్యనారాయణ రెడ్డి దంపతులు,దేవేందర్ రెడ్డి దంపతులు,మైపాల్ రెడ్డి దంపతులు,కాలనీవాసులు దేవాలయ కమిటీ సభ్యులు, వారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని గుర్తించి మెమెంటంతో సత్కరించిన కేఎంసి కళాశాల ప్రిన్సిపల్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:** కెఎంసి కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్ కళాశాలల ఆటల పోటీల టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు చెత్త కుప్పలుగా మట్టి కుప్పలుగా పడి ఉన్నటువంటి స్థలాన్ని ఆటలు ఆడే మైదానంగా తీర్చిదిద్ది కష్టపడినటువంటి కిందిస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని గుర్తించిన వారిని అభినందించడం తోపాటు మెమొంటో ఇవ్వడం జరిగింది.ఇట్టి గేమ్స్ టోర్నమెంట్ నిర్వహణ కొరకై కిందిస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు ఒక 20 రోజులుగా కష్టపడి ఆటలు ఆడే మైదానంగా తీర్చిదిద్దడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ తెలియజేస్తూ వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎంసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్,సెక్రెటరీ స్పోర్ట్స్ గుడ్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ మురళి,కేఎంసిపిడి ఎంజీఎం సూపర్డెంట్ చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణ మహొత్సవ వేడుకలో పాల్గొన్న గండ్ర దంపతులు



**తొలి అక్షరం/గణపురం,ఏప్రిల్17:** గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే సొంత గ్రామమైన బుద్ధారంలో అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవం నిర్వహించిన భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.గణపురం మండలం జడ్పిటిసి గండ్ర పద్మ దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...స్వామి వారి కృప కటాక్షాలు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు వేడుకున్నారు.

## ఉద్యమకారుడికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ సిరికొండ



**తొలి అక్షరం/గణపురం,ఏప్రిల్17:** గణపురం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉగ్ర సాయిలు మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ తొలి శాసనసభాపతి,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరై సాయిలు పార్థవ దేహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయిలుతో ఉన్న అనుబంధాన్ని మదికి తెచ్చుకున్నారు.తెలు రామచేంద్రు,పాశికంటి రామకృష్ణ,ఇంజపురి ప్రవీణ్‌గాజా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ నియోజకవర్గ ఆధార్ పార్టీ అభ్యర్థిగా జాటోతు రఘువర్మ నాయక్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్17:** నెక్కొండ మండల కేంద్రం లోనీ ముదిగొండ గ్రామ వాసి లంబాడసామాజిక వర్గానికి చెందిన జాటోతు రఘు వర్మ నాయక్ ను మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.అంతేకాకుండా తెలంగాణ ఉద్యమకారుడిగా,ఆధార్ పార్టీ కి విధేయుడుగా ప్రజా సేవకుడిగా పని చేస్తూనే ఉన్నాడు. ఈ మేరకు వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు గట్టు యుగేందర్ గౌడ్,పార్టీ ముఖ్య నాయకులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నగేష్ భూపాల్ పల్లి అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ శరత్ తో చర్చించి వారి సలహా సూచనలమేరకు రాష్ట్ర అధ్యక్షులు డా.ఈడ శేషగిరిరావు,జాటోత్ రఘువర్మ నాయక్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు. ఈ సందర్భంగా జాటోత్ రఘు వర్మ నాయక్ మాట్లాడుతూ..ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు కి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆధార్ పార్టీ కి మహబూబాబాద్ ప్రజానీకం పట్టం కట్టాలని అలాగే బడుగు బలహీనులకు ఇది సరి అయినటువంటి అవకాశం అని ఈ అవకాశాన్ని వినియోగించుకొని యువకులు పెద్ద ఎత్తున సపోర్టును అందించాలని పిలుపునివ్వడం జరిగింది.

## జల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహొత్సవం

**-భారీగా హాజరైన భక్తజనం**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్17:** చెన్నారావుపేట మండల కేంద్రం లోని జల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా భారీ భక్తజనం నడుమన సీతారాముల కళ్యాణం జరిగింది.ఈ కళ్యాణ లో తొగరు నరేందర్ రెడ్డి,తొగరు దేవేందర్ రెడ్డి అన్నదమ్ముల దంపతులు శ్రీరాముని సీతమ్మలను వధూవరులుగా అలంకరించి డప్పు సప్పుల మధ్య జల్లి గ్రామపంచాయతీ హనుమాన్ గుడి ముందు పెండ్లి పందిరిలో రామయ్య పెళ్లి కొడుకుగా సీతమ్మ పెళ్లి కూతురుగా కూర్చుండబెట్టి జీలకర్ర బెల్లం పెట్టి మూడు ముళ్ళు వేసి ముత్యాల తలంబ్రాలు పోయించారు.ఈ కళ్యాణాన్ని తిలకించుటకు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రేపు స్వతంత్ర అభ్యర్థి లోలుగు రాజశేఖర్ నామినేషన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్17:** పట్టణం వన్ వే జంక్షన్ సమీపం దగ్గర ప్రెస్ క్లబ్ సమావేశంలో లొలుగు రాజశేఖర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలు వల్ల అభివృద్ధి జరగడం లేదని వ్యాఖ్యానించారు.అలాగే ప్రజల ఆలోచించి మారితేనే తప్ప అభివృద్ధి జరగదని సమావేశంలో తెలిపారు.అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా లోలుగు రాజశేఖర్ నేడు నామినేషన్ కి నియోజకవర్గంలో నామినేషన్ వేయటానికి తన వెంటా మిత్రులు ప్రజలు శ్రేయోభిలాషులు అందరూ తరలిరావాలని నామినేషన్ విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జిగా గుట్టయ్య గౌడ్



**తొలిఅక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్17:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి గా పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ ను నియమించారు. పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకుని ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జిగా ప్రస్తుత ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నియమించబడిన గుట్టయ్య గౌడ్ మండలంలోని నైనాల ఎంపీటీసీ గా కొనసాగుతున్నారు. ఈ మేరకు బుధవారం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఎమ్మెల్సీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి మహేష్ కుమార్ గౌడ్ లు ఉత్తర్వులు జారీ చేస్తూ గుట్టయ్య గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా గుట్టయ్య గౌడ్ మాట్లాడుతూ.. క్రమ శిక్షణకు మారుపేరుగా,కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం గుర్తించి పదవిని అప్పగించడంజరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి పార్లమెంటు ఇంచార్జి గా నియమించినందుకు ఈ మేరకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకొనుటకు స్థానిక నాయకుల సహకారంతో కృషి చేస్తానని వెల్లడించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం మహెూత్సవం





**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్17:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ రామనవమిని పురస్కరించుకొని మండలంలోని ఆలయాల్లో బుధవారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో ఇనుగుర్తి చిన్న నాగారం అయ్యగారి పెల్లి చిన్న ముప్పారం కోమటిపల్లి లలో కళ్యాణ తంతులో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రామ భక్తులు,మహిళలు, రాజకీయ,నాయకులు,యువకులు,చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో రంగపూర్.లో శ్రీ రాములోరి కళ్యాణం





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్17:** ఖానాపూర్ మండలం రంగపూర్ లో శ్రీ కోదండ రామాలయంలో ఆర్చకులు రామాచార్యులు శ్రీఖర్,రంగనాథ్ స్వామి కోటయ్య ఆలయ ధర్మ కర్త పాపరావు పద్మ దంపతుల మధ్య రంగపూర్ శ్రీ కొదండ రామాలయంలో ఘనంగా శ్రీ సీతారమ చంద్ర స్వామి వారి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులతో ధర్మ పాల చెయ్యాలని క్రమ శిక్షణతో ఉండాలని శ్రీ రామ చంద్రుడు ధర్మ పాలన చేశాడన్నారు. సీతమ్మ వారు శ్రీరాముడు మానవ జన్మలో ఎన్నో కష్టాలు అవలోకగా అనుభవించి మనకి ఒక సందేశాన్ని ఇచ్చారన్నారు. శ్రీ మన్నారాయన అవతార మూర్తి అని రంగనాథ్ స్వామి ఆర్చకులు ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు. అనంతరం వచ్చిన భక్తలు అందరూ స్వామి వార్ల పై తలంబ్రాలు వేసి తీర్థ ప్రసాధాలతో కార్యక్రమం ముగిసింది.

## జ్యోతి నగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహెూత్సవం

### -దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఏప్రిల్17:** శ్రీరామనవమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం 112 డివిజన్ రామచంద్రాపురం పరిధిలోని జ్యోతి నగర్ కాలనీ లోని శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ... పుణ్య దంపతులైన సీతా రాముల శుభాశీస్సులతో అందరి మనసులు ఎప్పుడూ మంచి ఆలోచనలతో ఉండాలని ఆశిస్తూ అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంకటేశ్వర్ల స్వామి ఆలయానికి ముఖ్యఅతిథిగా గరికపాటి నరసింహారావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్17:** గూడూరు మండల కేంద్రం లో ని ఇటీవలే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూజాధి కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా మదనాపురం గ్రామంలో వెంకటేశ్వర్ల స్వామి ఆలయంలో గరికపాటి నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సీతరాముల వనవాసాని కి సంబంధించి ఘట్టాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా లింగాల రాధిక సుధీర్ రెడ్డి .( మదనపురం గ్రామ అభివృద్ధి ప్రదాత)గరికపాటి నరసింహారావు ను నూతన వస్త్రాలతో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గరికపాటి నరసింహారావు శిష్యులు పాల్గొనడం తోపాటు బండి వెంకన్న మాజీ సర్పంచ్ శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర పార్టీ ముఖ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా పత్తి కుమార్

### -ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతంకి, వెంకటయ్య, స్వర్ణ లకు ధన్యవాదాలు తెలిపిన పత్తి కుమార్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్17:** గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాములలోని బాలాజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కుమార్ పార్టీ కార్యకలాపాలలో చెరుకైన వ్యక్తిగా ఉంటూ.. పార్టీకి సంబంధించిన ప్రతీ సమావేశానికి హాజరవుతూ.. కేవలం వర్ధన్నపేట నియోజకవర్గమే గాక, వరంగల్ జిల్లాలోని నగరాలు, గ్రామాల నాయకులతో కార్యకర్తలతో అనేక సందర్భాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై అహర్నిశలు చేసిన శ్రమను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పత్తి కుమార్ ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్ ను నియమిస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా



అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ చేతుల మీదుగా పత్తి కుమార్ నియామకపు పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్క నాయకుడిని, కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పటికైనా ఎన్నటికైనా గుర్తిస్తుందన్నారు. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం, జిల్లా అధ్యక్షులు, డిసిసి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నరుకుడు వెంకటయ్య అదేవిధంగా నాకు నియమాకానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు మిత్రులందరికీ పత్తి కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల్లో ఆశల జల్లులు



ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా మించి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం, స్కైమెట్ ముందస్తు అంచనాలు రైతులకు ఆనందం కలిగించే శుభవార్త. ఈ దఫా కూడా ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులే ఉంటాయనే వార్తల మధ్య వర్షాలు దండిగానే కురుస్తాయనే ఐఎండి అధికారిక ప్రకటన ఒక్క వ్యవసాయ రంగంలోనే కాకుండా దానికి అనుబంధంగా ఉన్న అన్ని రంగాలకు కూడా ఆనందకరమైన వార్తనే. అయితే గత ఖరీఫ్ సీజన్‌కు ముందు కూడా ఐఎండి సాధారణ వర్షపాతమే నమోదవుతుందనీ ముందస్తుగానే ప్రకటించినా ప్రస్తుత సీజన్‌లో 94 శాతం వరకే వర్షపాతం నమోదు కావడంతో రైతుల్లో ఇంకా వానలపై నమ్మకం కలగడం లేదు. అభివృద్ధి చెందిన దేశాల మాదిరిగా మన దేశంలో కూడా వర్షాలు, వరదలు, ఎండలు, అతిశీతలం లాంటి వాతావరణ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేసే ఆధునిక వ్యవస్థ ఇంకా ఇక్కడ ఏర్పాటు కాలేదు. అమెరికాలో రైతులే కాకుండా ప్రజలు కూడా అక్కడి వాతావరణ హెచ్చరికల గురించి అధికారిక వాతావరణ వ్యవస్థలపై ఎక్కువగా ఆధారపడతారు. అక్కడి అంచనాలు దాదాపుగా 99 శాతం ఖచ్చితంగా ఉంటాయి. ఆ స్థాయిలో మనకింకా వాతావరణ వ్యవస్థలు ఏర్పడలేదు. దీని కారణంగానే మన వాతావరణ అంచనాలపై పూర్తిగా విశ్వాస పరిస్థితి ఏర్పడలేదు. అయినా అనుకూల దృక్పథంతో మనకు వచ్చే సీజన్‌లో మంచి వర్షాలే కురుస్తాయని ఆశిద్దాం. దానికి తగినట్లుగా వ్యవసాయ శాఖ ప్రణాళికలను సిద్ధం చేయాలి. ఒకవేళ వాతావరణం అనుకూలించకపోతే అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ ప్రణాళికలతో యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. ఇక ఐఎండి అంచనాలను పరిశీలిస్తే, సాధారణం అంటే జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో నైరుతి రుతుపవనాల కారణంగా సుదీర్ఘకాల సరాసరి వర్షపాతం 96 నుంచి 104 శాతం వరకు 868 మి.మీ వర్షం కురుస్తుందని ప్రామాణికంగా అర్థం చేసుకోవాలి. జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ వాటా 17.6 శాతమే. ఇది రకరకాల కారణాల వల్ల ప్రతియేటా తగ్గుతూ వస్తున్నది. ఇది ఆందోళనకర పరిణామమే. అయితే జాతీయ ఆదాయానికి వర్షాధార పంటభూముల నుంచి వచ్చే ఆదాయం 55 నుంచి 60 శాతం వరకు ఉంటుంది. దేశం సగానికి సగం సాగు భూముల్లో 141.4 మిలియన్ హెక్టార్ల భూములు నీటి పారుదల సౌకర్యం లేనివి. కేవలం వర్షాధారంగానే సాగు అవుతుంటాయి. ఐదింట మూడొంతుల కంటే ఎక్కువ మంది రైతులు ఎలాంటి నీటిపారుదల సౌకర్యం లేక తమ భూములను వర్షాధారంగా పండించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం రైతులకు శుభవార్త గానే పరిగణించక తప్పదు. అయితే ఈ ముందస్తు అంచనాలు ఎప్పుడూ కచ్చితంగా ఉండవు. గత ఏడాది ఐఎండి (భారత వాతావరణ విభాగం) సాధారణ వర్షపాతం ఉంటుందని ముందుగా తెలియజేసినప్పటికీ, సాధారణం కన్నా తక్కువ గానే సుదీర్ఘకాల సరాసరిలో 94 శాతం వరకే వర్షం కురిసింది. సాధారణం లేదా సాధారణం కన్నా మించి వర్షపాతం అన్న అంచనాలు ఆయా సీజన్‌లో మొత్తం వర్షపాతాన్ని సూచిస్తాయి తప్ప ప్రాదేశిక, తాత్కాలిక వర్షపాతం పరిస్థితిని చెప్పలేవు. అవి చాలా అసమానంగా కూడా ఉంటాయి. ఎల్‌నినో, లానినో ప్రభావం ఆధారంగా ఐఎండి, స్కైమెట్ అంచనాలు వెలువడుతుంటాయి. ఎల్‌నినో వర్షాభావ పరిస్థితిని చెప్పగా, లానినో విపరీతంగా వర్షాలు కురిసే పరిస్థితిని చెబుతుంది. పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతంలో సముద్ర ఉపరితలం వేడెక్కడంపై ఎల్‌నినో ప్రభావం అంచనా వేస్తారు. ఇది గత ఏడాదిలా నైరుతి రుతుపవనాలను బలహీనం చేయవచ్చు. ఈ ప్రభావంతో సీజన్ బలహీనంగానే ప్రారంభం కావచ్చునని స్కైమెట్ అంచనా. ఐఎండి కూడా ఇంచుమించు ఇదే విధంగా అంచనా వేసింది. అయితే ఈ రెండు సంస్థలు లానినో విషయంలో ఏకాభిప్రాయం వెలిబుచ్చాయి. పసిఫిక్ సముద్రం ఉపరితలం వేడి చల్లారి ఆగస్టులో నైరుతి పవనాలు బలం పుంజుకుంటాయని చెబుతున్నాయి. హిందూ మహాసముద్రం లోని ద్విధ్రువ పరిస్థితులు వర్షాగమనానికి అనుకూలంగా ఉంటాయని ఐఎండి సూచిస్తోంది. పశ్చిమ హిందూ మహాసముద్ర ఉపరితలం వేడెక్కితే, తూర్పు హిందూ మహాసముద్ర ఉపరితలం చల్లగా ఉంటుందని చెబుతున్నారు. రెండవ అర్ధభాగ సీజన్‌లో మొదటిభాగం వాతావరణ పరిస్థితులు కన్నా మెరుగ్గా ఉంటుందని అంచనా. ఖరీఫ్ సీజన్ లేదా వేసవిలో జూన్, జులైలో వరి, చిరుధాన్యాలు, కాయధాన్యాలు, సోయాబీన్ వంటివి సాగు చేయడానికి కీలకమైన కాలం.

# ఆరోగ్యమే అసలైన సంపద

మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. అప్పుడు మన శరీరంలో ఉత్పత్త అయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్‌లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది. నేటి సమాజంలో మద్యం, మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులు అనే తేడా లేకుండా దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు, ఘర్షణలకు పాల్పడుతున్నారు. చిన్నపెద్ద, ముసలిముతక, నెలలు నిండిన పసిమొగ్గల నుంచి పండుముదుసలి వాళ్లపై అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నారు. దాంతో ఉదయం మొదలుకొని అర్ధరాత్రి దాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి మద్యం నిషేధించాలి. డ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధనలు, చట్టాలు అమలు చేయాలి. హత్యలు, అత్యాచారాలు 90% వీటి మూలంగానే జరుగుతున్నాయి. ప్రభుత్వం ధనార్జన ధ్యేయాన్ని పక్కనపెట్టి మద్యాన్ని పూర్తిగా రూపుమాపాలి. దానికి యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా నడుంబిగించాలి. పచ్చని పల్లెల్లో కుటుంబాల మధ్య మద్యం మహమ్మారి కలహాలు సృష్టిస్తోంది. సాఫీగా సాగే కాపురాల్లో చిచ్చుపెడుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తోంది. దేశానికి వెన్నెముకయిన యువత గ్రంథాలయాల్లో ఉండాల్సిన వారు.. మద్యం దుకాణాల్లో ఉంటూ మత్తులో తిరుగుతున్నారు. దానికి తోడు గంజాయి, డ్రగ్స్‌కు బానిస అవుతున్నారు. ఇవి హత్యలు, ఆత్మహత్య లు, అత్యాచారాలు, ఘర్షణలకు దారితీస్తున్నాయి. సమాజ శ్రేయస్సు, గ్రామాల అభివృద్ధి, యువత, ప్రజల భవిష్యత్ దృష్ట్యా బెల్ట్ షాపులు నిషేధించాలి. మద్యం షాపుల నిర్వహణను నిర్వాహకులు స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ప్రజల ఆర్థిక, ఆరోగ్య అంశాలను దృష్ట్యా మద్యాన్ని ప్రభుత్వం రూపుమాపాలి. దానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి. మద్యపాన నిషేధం విధించిన గ్రామాలను ఆదర్శంగా తీసుకొని పల్లెలు అభివృద్ధి వైపు బాటలు వేయాలి. దేశానికి పల్లెలు పట్టుగొమ్మల లాంటివి. దేశాభివృద్ధిలో వాటి భాగస్వామ్యం కీలకం. అలాంటి పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గ్రామాల్లో ఉపాధి పేరిట కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి అందులో విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం విక్రయిస్తున్నారు. ముందు కిరా ణం.. లోన మందు పురాణం నడిపిస్తున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా తాగేసి ఆరోగ్యంపాడు చేసుకుంటున్నారు. అంతేకాక దాని వల్ల కొన్ని కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. కుటుంబ, సంసార కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఇతర సమస్యలు ఉన్నవారు వాటిని మర్చిపోవడం కోసం మద్యానికి బానిసలవుతున్నారు. తాగడం వల్ల ఉన్న సమస్యల నుంచి ఉపశమనం కలగవచ్చు, వాటిని మర్చిపోవచ్చు అనుకునేవారు అధికం. అది ఎంత మాత్రం నిజం కాదు. మద్యం అలవాటుతో మరిన్ని ఎక్కువ ఇబ్బందులు, కష్టాలను మనం కొని తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది. రక్తంలో ఆల్కహాల్ పెరిగాక మాటల్లో, నడకలో మార్పు వస్తుంది.